క్లుప్తంగా

కొండపి అసెంబ్లీ బరిలో 15 మంది

కొండపి (మర్రిపూడి): కొండపి నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల బరిలో 15మంది ఉన్నట్లు ఆర్ఓ ఎ.కుమార్ తెలిపారు. సోమవారం మాట్లాడుతూ 2024 ఎలక్షన్స్‌లో కొండపి అసెంబ్లీ నియోజకవర్గానికి 25 మంది 47 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారన్నారు. నామినేషన్‌ల పరిశీలన తరువాత 4గురు అభ్యర్థుల నామినేషన్‌లు వివిధ కారణాలతో తిరస్కరించామన్నారు. నామినేషన్లు పరిశీలన అనంతరం 21 మంది అభ్యర్థులు ఉండడగా.. నామినేషన్‌ల ఉపసంహారణలో ఆరుగురు ఉపసంహరించుకున్నారు. నామినేషన్‌ల ఉపసంహరణ తరువాత కొండపి అసెంబ్లీ నియోజకవర్గ బరిలో 15 మంది నిలిచారని చెప్పారు. వీరిలో ప్రధాన పార్టీ అభ్యర్థులు 11మంది ఉండగా, స్వతంత్ర 4గురు అభ్యర్థులున్నారు. ప్రధాన పార్టీ అభ్యర్థులకు పార్టీ గుర్తులు ఉండగా, స్వతంత్ర అభ్యర్థులకు ఎలక్షన్ కమిషన్ ఆదేశాల ప్రకారం గుర్తులు కేటాయించామన్నారు. ప్రధాన పార్టీ అభ్యర్థుల్లో యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ తరఫున ఆదిమూలపు సురేష్, టీడీపీ నుంచి డోలా బాల వీరాంజనేయస్వామి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరఫున సుధాకర్ రావు పసుమర్తి తదితరులు బరిలో ఉన్నారన్నారు. కాగా గ్లాసు గుర్తు ఎవరికీ కేటాయించలేదు.

40 మద్యం బాటిళ్లు స్వాధీనం

సీఎస్‌పురం(పామూరు): సీఎస్‌పురంలోని డీజీపేట రోడ్డులో మద్యం బాటిళ్లను తరలిస్తున్న వ్యక్తిని సోమవారం రాత్రి అరెస్టు చేసినట్లు ఎస్సై బి.ప్రేమ్‌కుమార్ తెలిపారు. అతని వద్ద నుంచి 40 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

టీడీపీ నీచ రాజకీయం

వెలిగండ్ల: ఓటమి భయంతో తెలుగుదేశం పార్టీ నీచ రాజకీయాలకు తెరతీసింది. వైఎస్సార్ సీపీ సానుభూతిపరులను ప్రలోభాలకు గురి చేసి బలవంతంగా టీడీపీ కండువాలు కప్పుతున్నారు. అయితే వారంతా అభిమానం చంపుకోలేక తిరిగి వైఎస్సార్ సీపీలో చేరుతున్నారు. మండలంలోని కొత్తకండ్రిక, పూలికుంట్లలో చర్చిల నిర్మాణాలకు విరాళం అందిస్తామని చెప్పి టీడీపీ నేతలు కనిగిరి తీసుకెళ్లి కండువాలు కప్పారు. ముసిలిపల్లిలో దేవాలయానికి తన వంతు సహకారం అందిస్తామని 16 కుటుంబాలకు మాయమాటలు చెప్పి టీడీపీ కండువాలు కప్పారు. తిరిగి ఆ 16 కుటుంబాలు గ్రామంలోకి వచ్చి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణయాదవ్‌ను సమక్షంలో పార్టీలో చేరారు. శనివారం మోటుపల్లి సర్పంచ్ గాలి తిరుపతిరెడ్డిపై ఒత్తిడి తీసుకువచ్చి టీడీపీ కండువా కప్పారు. అయితే వైఎస్సార్ సీపీపై ఉన్న అభిమానంతో ఆయన తిరిగి వైఎస్సార్ సీపీ చేరారు. ఓటమి భయంతో టీడీపీ ఇలాంటి నీచ రాజకీయాలకు పాల్పడుతోందని నాయకులు ధ్వజమెత్తుతున్నారు.

గుడ్ మార్నింగ్ కనిగిరి

- జనంతో దద్దాల మమేకం
- వినూత్న ప్రచారానికి విశేష స్పందన

కనిగిరి రూరల్: ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ గుడ్ మార్నింగ్ కనిగిరి అంటూ.. వేకువజాము నుంచే ప్రజల్లోకి వచ్చి మమేకమాయ్యరు. కనిగిరి పట్టణంలో సోమవారం దద్దాల నారాయణ యాదవ్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పార్టీ శ్రేణులతో కలిసి పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఉన్న టీ కొట్ల వద్దకు, బడ్డీ బంకుల వద్దకు, టిఫెన్ సెంటర్ల వద్దకు, పండ్ల వ్యాపారులు, హమాలీలు వద్దకు వెళ్లి వారిని ఆప్యాయంగా పలకరించారు. అన్నా.. అక్కా నేను మీ తమ్ముడ్ని.. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి.. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నే మళ్లీ సీఎం కావాలని వివరించారు. ఈ వినూత్న ప్రచారానికి విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యన్నారాయణరెడ్డి, పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఏఎంసీ చైర్మన్ చింతగుంట్ల సాల్మన్ రాజు, వాసవీసత్ర సముదాయ జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, వైస్ చైర్మన్లు సిరుప గోవర్ధన్‌రెడ్డి, ఆర్ మాణిక్యరావు, పార్టీ రాష్ట్ర, జిల్లా కార్యదర్శులు బసిరెడ్డి పిచ్చిరెడ్డి, ఎస్‌కే ఖాజా, ఎస్‌కే జిలానీ, నర్సారెడ్డి, ఎస్‌కే ఖాశింసా, ఎస్‌కే ఫయాజ్, మీరావలి, దేవకి సుబ్రహ్మణ్యం, చింతం శ్రీనివాసుల యాదవ్, కంటు గురవయ్య, తొగురు పిచ్చయ్య, జి.లింకన్, సయ్యద్ నాయబ్ రసూల్, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, ఆవుల భాస్కర్‌రెడ్డి, డాక్టర్ రసూల్, మాదాల సుబ్బారావు, ఓబులేసు, శిగా కృష్ణారావు, చిన కాశయ్య, చింతలపూడి వెంకటేశ్వర్లు, డి. చెంచులు, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, చింతంగుంట్ల కిషోర్, గోనా సదా, పలుకూరి భాస్కర్, మన్సూర్, నాగూర్‌వలి, రహిమాన్, బాలకృష్ణారెడ్డి, కౌన్సిలర్లు, ఏఎంసీ డైరక్టర్లు, గృహ సారథులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.


టీ కొట్టు ముచ్చట్లలో దద్దాల నారాయణ యాదవ్, పార్టీ నేతలు


పండ్ల వ్యాపారితో దద్దాల నారాయణ, పార్టీ నేతలు

సమస్యల పరిష్కారానికి కృషి


బత్తుల సుప్రజకు పార్టీ కరపత్రికను అందిస్తున్న మంత్రి సురేష్ కుమార్తె శ్రిష్టి

సింగరాయకొండ (మర్రిపూడి): సింగరాయకొండ మండల కేంద్రంలో దేవాదాయ భూముల రిజిస్ట్రేషన్ సమస్య పరిష్కారానికి, అయితా రామయ్య శ్రేష్టి సత్రం సమస్యను పరిష్కరించేందుకు తన తండ్రి సురేష్ సహకారంతో కృషి చేస్తామని ఆయన కుమార్తె శ్రిష్టి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సింగరాయకొండ మండల కేంద్రంలోని సుందర్ నగర్ ఎస్సీ, ఎస్టీ కాలనీలో సోమవారం పర్యటించారు. ఆమె మాట్లాడుతూ తన తండ్రి సురేష్ మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రెండు నియోజకవర్గాలను అభివృద్ధి చేశారని, ప్రస్తుతం కొండపి ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించిన నాలుగు నెలల కాలంలో పలు సమస్యలను పరిష్కరించారని వివరించారు. ఒక పక్క అభివృద్ధిపై దృష్టి సారించి మరో పక్క పెండింగ్ సమస్యలు పరిష్కరించారని ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని పూర్తి స్థాయిలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారని సింగరాయకొండను మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతారని భరోసా ఇచ్చారు. రానున్న ఎన్నికల్లోతన తండ్రితో పాటు ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్ కుమార్‌రెడ్డి, ఆర్టీసీ నెల్లూరు జోన్ చైర్మన్ బత్తుల సుప్రజ, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ సర్దార్, షేక్ పటేల్, ఆదాం, పామర్తి మాధవరావు, మసనం వెంకట్రావు, యనమల మాధవి, సోమిశెట్టి సురేష్, గాదంశెట్టి గుప్తా, షేక్ నియాజ్, షేక్ అబ్దుల్లా, ఇండ్ల సుజాత, తన్నీరు భారతి, కొడవల మణి, కట్టా రమేష్, షేక్ అల్లా భక్షు, చుక్కా కిరణ్‌కుమార్, స్వాములు, విజయ్, వసంతరావు, సంజీవరావు, షేక్ సలీం బాషా, షేక్ జానీబాషా, షేక్ కరీం, షేక్ సంధానిబాషా, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలన జగనన్నకే సాధ్యం


తిమ్మరాజుపల్లెలో ఇంటింటి ప్రచారంలో దద్దాల మంజుభార్గవి, ఇతర నేతలు

సీఎస్‌పురం(పామూరు): సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను మళ్లీ సీఎం చేయాలని వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణయాదవ్ సతీమణి దద్దాల మంజుభార్గవి, జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, మండల పార్టీ అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య అన్నారు. మండలంలోని రాజుపాలెం, తిమ్మరాజుపల్లి, బోయమడుగుల, పిల్లిపల్లి, తుంగోడు, దేవకిమర్రి, బాలుపల్లి, వెంకటాయచెరువు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం సర్పంచులు బొట్లా చిరంజీవి, పందిళ్ల నాగమణి ఆధ్వర్యంలో నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాయన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా దద్దాల నారాయణయాదవ్, ఎంపీగా డాక్టర్ చెవిరెడ్డి భాస్కరరెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, పార్టీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, జేసీఎస్ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, నారాయణస్వామి ఆలయ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు బొర్రాజు రమణయ్య, టీయూసీ అధ్యక్షుడు మేకల బాలు యాదవ్, సర్పంచ్‌లు బోయమడుగుల బొట్లా చిరంజీవి, రాజుపాలెం పందిళ్ల నాగమణి, ముదుమాల నారాయణరెడ్డి, మిరియం వెంకటేశ్వర్లు, ఇండ్లా బాలయ్య, పులి రామిరెడ్డి, యం.అటీలయ్య, సంగిశెట్టి వాసు, వేల్పుల నారాయణ, మోరం మొరార్జి, చీర్లదిన్నె లక్ష్మీనారాయణ, మన్నేపల్లి రవి, నన్నసాని వెంకటేశ్వర్లు, యనమల వెంకటయ్య, చిన్న, నాగం వెంకటస్వామి, ధనెంకుల నాగేశ్వరరావు, నాగార్జున, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

బస్సు ప్రయాణికులకు జూపూడి పరామర్శ


షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమవుతున్న టీఎస్ ఆర్టీసీ బస్సు

టంగుటూరు: సూరారెడ్డిపాలెం వద్ద తెలంగాణ ఆర్టీసీ బస్సు షార్ట్ సర్క్యూట్ కారణంగా ఆదివారం అర్ధరాత్రి దగ్ధమైన విషయం తెలిసిందే. 23 మందికి ఎటువంటి ప్రాణాపాయం కలుగకుండా బస్సు నుంచి బయటకు దించారు. ఆ సమయంలో ఒంగోలు నుంచి టంగుటూరు వైపు వెళుతున్న ప్రభుత్వ సామాజిక న్యాయ సలహాదారు జూపూడి ప్రభాకర్ కారు ఆపి బస్సు డ్రైవర్, ప్రయాణికులను పరామర్శించారు. ఫైర్, పోలీసు సిబ్బందిని ప్రయాణికుల పరిస్థితి తెలుసుకొని, ధైర్యం చెప్పారు. ఆయన వెంట బొట్ల రామారావు, బొడపాటి అరుణమ్మ పాల్గొన్నారు.


ప్రయాణికులను పరామర్శిస్తున్న జూపూడి ప్రభాకర్

జగనన్న రాక కోసం ఎదురు చూపులు

సింగరాయకొండ(మర్రిపూడి): టంగుటూరులో మంగళవారం మంగళవారం ఉదయం 10 గంటలకు ఎన్నికల పర్యటనలో భాగంగా జననేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వస్తున్నారన్న సమాచారంతో ప్రజలు ఎదురుచూస్తున్నారు. తమ సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ఇచ్చి ఆదుకున్నారని, కరోనా సమయంలో ప్రాణహాని జరగకుండా కంటికి రెప్పలా కాపాడుకున్న వ్యక్తిని చూడాలని చిన్నా, పెద్దా తేడా లేకుండా ఉత్సాహంగా ఉన్నారు. ముఖ్యంగా వృద్ధులు వారి ఆశీర్వచనాలు ఇవ్వాలని ఎదురు చూస్తున్నారు.

9,272 మందికి పింఛన్ అందజేత

సింగరాయకొండ (మర్రిపూడి): సింగరాయకొండ మండలంలో మే1 నుంచి 3వ తేదీ వరకు 9,272 మంది లబ్ధిదారులకు ఫించన్ పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీఓ నగేష్‌కుమారి తెలిపారు. కొంత మందికి డీబీటీ పద్ధతిలో బ్యాంకు ఖాతాల ద్వారా చెల్లిస్తామని, దివ్యాంగులు, మంచంలో ఉన్న వృద్ధులకు నేరుగా ఇంటికి వెళ్లి ఇస్తామన్నారు. డీబీటీ లబ్ధిదారులు 7,090 మంది, పింఛన్ నేరుగా చెల్లించే లబ్ధిదారులు 2,182 మంది ఉన్నారన్నారు. జూన్ నెలలో కూడా ఇలాగే అందిస్తామన్నారు.

ప్రజారంజక మేనిఫెస్టో

వెలిగండ్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టో ప్రజారంజకంగా ఉందని జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని గుడిపాటిపల్లి, పి.నాగులవరం, జాళ్లపాలెం, పందువ, పి.రాళ్లపల్లి, వెదుళ్లచెరువు గ్రామాల్లో సోమవారం వైఎస్సార్ సీపీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుంటక తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన మేనిఫెస్టోను 99 శాతం అమలు చేసిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో సర్పంచులు కటికల రిబ్కా వెంకటరత్నం, దమ్ము లక్ష్మీ, శ్యామల కృష్ణారెడ్డి, మల్లెల మహేష్, గోనా సుదర్శనం, టి.సురేష్‌బాబు, మాజీ జెడ్పీటీసీ రామన తిరుపతిరెడ్డి, మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, జేఏసీ మండల కన్వీనర్ పొల్లా సుబ్రహ్మణ్యం, ఎంపీటీసీలు పి.నాగేశ్వరరావు, గిద్దా తిరుపతమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు వై నాగూర్‌యాదవ్, కటికల వెంకటరత్నం, మారం వెంకటేశ్వరరెడ్డి, చెన్నకృష్ణ, ముక్కు వెంకటేశ్వరరెడ్డి, టి.నాని, సైకం వెంకటేశ్వరరెడ్డి, గంజి రవీంద్ర, యెలికె నారాయణ, దమ్ము చెన్నకేశవులు, గోనా జేమ్సు, గిద్దా బ్రహ్మయ్య, నన్నసాని నారాయణ, మోడీ నారాయణ, మీనిగ బాలయ్య, ఆర్ఎంపీ సిద్దయ్య, పరమేశ్వరరెడ్డి పాల్గొన్నారు.


గుడిపాటిపల్లిలో వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో కరపత్రాలు అందజేస్తున్న జెడ్పీటీసీ తిరుపతిరెడ్డి

చంద్రబాబుపై కేసు నమోదు చేయాలి

- ఓటమి భయంతోనే నీచ రాజకీయాలు
- పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి


వైఎం ప్రసాద్‌రెడ్డి

కనిగిరి రూరల్: టీడీపీ నేత చంద్రబాబు నాయుడు సభ్య సమాజంలో పనికి రాని వ్యక్తి అని.. ఓటమి భయంతోనే నీచ రాజకీయాలకు పాల్పడుతున్నాడని పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎంతో హుందాగా మాట్లాడుతుంటే.. 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉందని చెప్పే చంద్రబాబు నీచ స్థాయికి దిగజారి మాట్లాడుతున్నారని ఘాటుగా విమర్శించారు. సీఎంను ఉద్దేశించి నిన్ను చంపేస్తే ఏమవుతుందని.. చంద్రబాబు బహిరంగ సభలో మాట్లాడాన్ని తీవ్రంగా మండిపడ్డారు. ప్రజా క్షేత్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎదుర్కొలేకనే ఇలాంటి దుర్మార్గపు వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కనుసైగ చేస్తే చాలు వైఎస్సార్ సీపీ శ్రేణులు ఆగ్రహజ్వాలల్లో చంద్రబాబు మసై పోతారన్నారు. చంద్రబాబు హద్దులు దాటి చేస్తున్న ఆరోపణలు, దూషణలు చూస్తుంటే అతనిలో ఉన్న.. అసహనం, భయాన్ని చూపుతున్నాయన్నారు. చంద్రబాబు వ్యాఖ్యలు చూస్తుంటే సీఎం వైఎస్ జగన్ ర్మోహన్‌రెడ్డికి ప్రాణహాని ఉందని అర్థమవుతుందన్నారు. కుట్రలు, కుతంత్రాలు, హత్య ప్రేరేపిత, ప్రోత్సాహిత వ్యాఖ్యలతో రాజకీయాలు చేస్తున్న చంద్రబాబుపై సుమోటోగా కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

శీతల గిడ్డంగుల్లో నిల్వల వివరాలు తెలపాలి


రైతులతో మాట్లాడుతున్న చైర్మన్ యశ్వంత్ కుమార్


టంగుటూరులో వేలం నిర్వహిస్తున్న శ్రీనివాసరావు

టంగుటూరు: పొగాకు రైతులు శీతక గిడ్డంగుల్లో నిల్వ ఉంచే పొగాకు బేళ్ళ వివరాలు బోర్డు అధికారులకు తెలపాలని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు. కోల్డు స్టోరేజీల్లో ఉంటే అనుమతులు తీసుకొని తేవాలన్నారు. సోమవారం ఆలకూరపాడు, రావివారిపాలెం, అనంతవరం, పాలేటిపాడు, జయవరం గ్రామాల రైతులు 1025 బేళ్ళను వేలాని తీసుకురాగా వాటిలో 930 కొనుగోలు జరిగగా, 95 బేళ్ల తిరస్కరణ జరిగాయి. గరిష్ట ధర రూ. 293 కాగా, కనిష్ట ధర రూ. 215 పలకగా, సరాసరి రూ. 258. 44 ధర పలికింది. ఈ వేలంలో మొత్తం 36 మంది వ్యాపారులు పాల్గొన్నారని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

నాణ్యమైన బేళ్లకే అధిక ధర

కొండపి (మర్రిపూడి): నాణ్యమైన బేళ్లకు అత్యధిక ధర పలుకుతుందని పొగాకు బోర్డు చైర్మన్ చిడిపోతు యశ్వంత్ కుమార్ అన్నారు. కొండపిలో జరుగుతున్న వేలాన్ని సోమవారం పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ కోల్డ్ స్టోరేజీల్లో బేళ్లు ఉన్న రైతులు లెక్కలు తెలియజేయాలని బోర్డు అనుమతి తీసుకొని వేలం కేంద్రానికి తీసుకొనిరావాలని కోరారు. వేలం నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్, బొడ్డపాటి బ్రహ్మయ్య తదితరులు ఉన్నారు. కాగా స్థానిక పొగాకు వేలం కేంద్రం పరిధిలో సోమవారం జరిగిన పొగాకు వేలంలో పొగాకు అత్యధిక ధర రూ. 294 పలికింది. ఈ సీజన్‌లో అత్యధిక ధర దక్కింది.

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

వెలిగండ్ల: సంక్షేమ ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించాలని జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని వెలిగండ్లలో సోమవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గుంటక తిరుపతిరెడ్డి మాట్లాడుతూ 2019లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టోను 99 శాతం అమలు చేశారన్నారు. గతంలో చంద్రబాబు 600 హామీలు ఇచ్చి ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా దద్దాల నారాయణయాదవ్, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాల గురించి వివరించారు. మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, జేఏసీ చైర్మన్ పొల్లా సుబ్రహ్మణ్యం, సర్పంచ్ టి.సురేష్‌బాబు, మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ హమీద్, వైఎస్సార్ సీపీ నాయకులు వై నాగూర్‌యాదవ్, టి. నాని, మారం వెంకటేశ్వరరెడ్డి, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకుంటేనే రాష్ట్రం సస్యశ్యామలంగా ఉంటుందని రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి అన్నారు. మండలంలోని కిష్టంపల్లిలో సోమవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చింతలచెరువు సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థిగా దద్దాల నారాయణయాదవ్, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఎంపీపీ గాయం సావిత్రి, కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, యూత్ అధ్యక్షుడు భవనం కృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు గురుప్రసాద్, సర్పంచ్ ఉడుముల వెంకటయ్య, ఎంపీటీసీ కోటపాటి శోభ, మోహన్‌రావు, మాలకొండారెడ్డి, మాజీ సర్పంచ్ సీహెచ్ వెంకటేశ్వరరెడ్డి, జి.రమణయ్య, కె శ్రీనివాస్ పాల్గొన్నారు.


కిష్టంపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న చింతలచెరువు సత్యనారాయణరెడ్డి


వెలిగండ్లలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి

కనిగిరి బరిలో 12 మంది

కనిగిరి రూరల్: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సోమవారం నామినేషన్ల ఉప సంహారణల ప్రక్రియ ముగిసింది. ఈ మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఆర్వో పాలపర్తి జాన్ ఇర్విన్ అధ్వర్యంలో ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల జాబితా.. వారికి వచ్చిన ఎన్నికల గుర్తుల జాబితాను విడుదల చేశారు. నామినేషన్ల ఆమోదం పొందిన 13 మందిలో ఒక్కరు మాత్రమే సోమవారం ఉప సంహరణ చేసుకోగా.. 12 మంది బరిలో నిలిచినట్లు అధికారులు వెల్లడించారు.

అభ్యర్థి పేరు	పార్టీ	ఎన్నికల గుర్తు
దద్దాల నారాయణ యాదవ్	వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ	సీలింగ్ ఫ్యాన్
ఉగ్ర నరసింహారెడ్డి	తెలుగుదేశం	సైకిల్
దేవరపల్లి సుబ్బారెడ్డి	కాంగ్రెస్	హస్తం
తాతపూడి ప్రభుదాస్	బహుజన సమాజ్ పార్టీ	ఏనుగు
ఎస్‌కే అల్లా బక్ష	ఇండియన్ ముస్లిం లీగ్	నిచ్చెన
దమ్ము వెంకటేష్	లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ	వెల్
పందిటి అల్లూరయ్య	పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా	టెలివిజన్
ఎస్‌కే నజీర్ బాషా	సమాజ్‌వాది పార్టీ	సైకిల్ పంప్
కె.కుర్షిద్	స్వతంత్ర్య	రింగ్
ఎస్‌కే మస్తాన్‌వలి	స్వతంత్ర్య	బ్యాట్
ఎస్‌కే సుభాని	స్వతంత్ర్య	గ్యాస్ స్టవ్
ముప్పర్లపాటి షంషీర్ బాషా	స్వతంత్ర్య	బక్కెట్

బ్యాంకుల ద్వారా అవ్వా తాతలకు పింఛన్

లింగసముద్రం: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బ్యాంకుల ద్వారా అవ్వాతాతలకు ఫింఛన్ పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీఓ యు.శేషుబాబు సోమవారం తెలిపారు. మే 1న సెలవు అయినందున 2వ తేదీ నుంచి బ్యాంకుల ద్వారా పింఛన్ నగదు ఇస్తామన్నారు. దివ్యాంగులు, డయాలసిస్ వ్యాధిగ్రస్తులకు సచివాలయ ఉద్యోగులు ఇంటికి వచ్చి పింఛన్ నగదు అందిస్తామని చెప్పారు. మండలంలో మొత్తం పింఛన్లు 5408 మంది ఉండగా 4122 మంది అవ్వాతాతలకు బ్యాంకుల ద్వారా రూ.1,23,6600 నగదును ఇస్తామని చెప్పారు. దివ్యాంగులు, డయాలసిస్ మొదలైనవారు 1286 మంది ఉండగా రూ.36,12000 నగదును ఇంటిదగ్గర ఇస్తామని చెప్పారు. దివ్యాంగులకు మే 1వ తేదీ నుంచి సచివాలయ ఉద్యోగుల ద్వారా పింఛన్ పంపిణీ చేస్తామని చెప్పారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమం మే 5 వరకు ఉంటుందని తెలిపారు.

వైఎస్సార్ సీపీలోకి చేరికలు


టీడీపీ వారిని వైఎస్సార్ సీపీలో చేర్చుకుంటున్న హుసేన్‌రెడ్డి, ఇతర నేతలు

పామూరు: మండలంలోని దూబగుంట్ల గ్రామానికి చెందిన పలు కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా సోమవారం రాత్రి స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ రైతువిభాగం మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాసరెడ్డి అధ్వర్యంలో దూబగుంట్ల గ్రామ పంచాయతీకి చెందిన ఉడుముల వెంకటేశ్వర్లు, సైకం గురవారెడ్డి, కొరివి వేణు, కొరివి గోపీలతో పాటు పలు కుటుంబాల వారు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి, బూత్‌కమిటీ మండల అధ్యక్షుడు గట్లా విజయభాస్కర్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా డాక్టర్ దద్దాల నారాయణయాదవ్, ఎంపీగా డాక్టర్ చెవిరెడ్డి భాస్కరరెడ్డిలను గెలిపిస్తామన్నారు. కోటపాటి రవికుమార్‌రెడ్డి, రేగలగడ్డ నాగరాజు, ఉడుముల ఆదినారాయణ, వెంకటసుబ్బయ్య, రంగారెడ్డి పలువురు పాల్గొన్నారు.